జగనన్న ఇళ్ల పేరిట భారీ దోపిడీ

జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర - విజయ నగరం టౌన్ : జగనన్న ఇల్లు పేరిట భారీ దోపిడీ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిందని, రాష్ట్రం అభి వృద్ధి చెందాలంటే జనసేన పార్టీ అధి కారంలోకి రావాలని జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. జగనన్న ఇల్లు పేదలకు కన్నీళ్లు కార్య క్రమంలో భాగంగా ఆదివారం విజయ నగరం జిల్లాకు విచ్చేసిన ఆయనకు ముం దుగా వై జంక్షన్ వద్ద పార్టీ కార్యకర్తలు ,నేతలు స్వాగతం పలికారు అనంతరం సంతకాల వంతెన, కలెక్టర్ ఆఫీస్, కేఎల్ పురం మీదుగా గుంకలంలో నిర్మిస్తున్న జగనన్న ఇళ్ల వద్దకు ర్యాలీగా చేరారు. ఈయనకు భారతీయ జనతా పార్టీ నేతలు తమ సంఘీ భావాన్ని తెలిపారు. ఈ సంద ర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిపై ప్రధాని మోడీకి రానున్న కాలంలో తెలియజేస్తామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం జగనన్న కాలనీ పేరట పది వేల నుండి 12 వేల కోట్ల రూపాయలు దోపిడీ చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం దోపిడీలకు మారుపేరుగా నిలి చిందన్నారు. తప్పులను ఎండ కడు తున్న నేతలను భయ బ్రాంతులకు గురి చేయడం అన్యాయం అన్నారు. ప్రస్తుత యువత అంతా తప్పు చేసిన వారిపై ప్రశ్నిం చేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. రానున్న కాలంలో 25 సంవత్సరాలు భవిష్యత్తు కావాలంటే జనసేన పార్టీ అధికారంలోకి రావా లన్నారు. ఉత్తరాంధ్రలో జనసేన పార్టీకి గతంలో కంటే అపూర్వ ఆదరణ పెరి గిందన్నారు. జనసేన పార్టీ అధి కారంలోకి రాగానే ప్రతి పేదవారికి ఇసుక ఉచితంగా ఇస్తామని, అవినీతిరహిత పాలన ఎలా ఉంటుందో చూపిస్తానన్నారు. ప్రస్తుత వైసిపి నేతలను చూసి ప్రజలంతా భయబ్రాంతులకు గురి అవుతున్నారు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కట్టించిన జగనన్న కాలనీలో కనీసం రోడ్లు కూడా వేయలేదు అన్నారు. అన్నం పెట్టిన రైతు లంటే తనకు ఎంతో అభిమానమని వారికోసం ఇప్పటికే ఐదు కోట్ల రూపా యలను ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. రానున్న కాలంలో వైసీపీని కిందకు దించి జనసేన పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలి



విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పెండింగ్‌లో ఉన్న డీఏ లను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టి యూ) రాష్ట్ర అధ్యక్షులు ఎల్.సాయి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక అమర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఉద్యో గస్తుల వ్యవహరిస్తున్న తీరు దారుణం అన్నారు. ఇంత వరకు పెండింగ్లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీపీఎఫ్ మరియు ఏపీజిఎల్ఐ లోన్‌లకు సమస్యలను వెంటనే పరిష్కరిం చాల న్నారు. అనంతరం ఎస్‌టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వై.అప్పా రావు, డి.శ్యామ్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగస్తులపై చిన్నచూపు చూడడం సరి కాదన్నారు. డిఎస్‌సి 2003 వారికి పాత పెన్షన్ విధానాన్నే పునరు ద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.జోగారావు, రాష్ట్ర కౌన్సిలర్ గోవిందరావు, రాష్ట్ర గిరిజన కమిటీ కన్వీనర్ ఎస్ఎస్ దొర, మరియు జిల్లా మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులను నాగార్జున పరామర్శ

విశాలాంధ్ర - గరివిడి : మండ లంలో విజయరామపురం గ్రామంలో మొన్న జరిగిన అగ్ని ప్రమాదంలో 9 పశువుల శాలలు కాలి బూడిదైనా కారణంగా విజయ నగరం పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు, చీపురుపల్లి నియోజకవర్గ ఇంచార్జి కిమిడి నాగార్జున ఆదివారం బాధితులను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసు కుంటున్నారు. ఆయనతో పాటు గరివిడి మండల టిడిపి అధ్యక్షులు సరేపాక సురేష్ బాబు, విజయనగరం జిల్లా టిడిపి రైతు అధ్యక్షులు పైల బలరాం, కుమరాం గ్రామ సర్పంచ్ ముల్లు రమణ, వి.పి.రేగ ఎక్స్ సర్పంచ్ రాయిపురెడ్డి రామకృష్ణ, మరియు దిండి రమేష్, విజయరాంపురం గ్రామ టీడీపీ నాయకులు సమక్షంలో టీడీపీ పార్టీ తరఫున క్షతగాత్రులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.

టీడీపీ సీనియర్ నాయకులకు శివరామకృష్ణ పరామర్శ

విశాలాంధ్ర - దత్తిరాజేరు : మండలంలో గల గదబలస గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గిడిజాల సూర్యనారాయణ ఇటీవల కంటికి శస్త్ర చికిత్స చేసుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమన్వయ కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఆదివారం ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు, తెలుగు యువత అధ్యక్షులు మండల మోహన్ రావు, తర్లాడ శంకరరావు, మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు

వైభవంగా ఆర్యవైశ్యుల కార్తీక వనసమారాధన



విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట పట్టణ శివారు పుణ్యగిరిలో నియోజకవర్గ ఆర్యవైశ్యుల వనసమారాధన కార్యక్రమం ఆదివారం వైభవంగా జరిగింది. ఆర్యవైశ్యుల వనసమారాధన కార్యక్రమానికి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తదితరులు ముఖ్య అతిధులుగా హాజరయి వాసవీమాతను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు కేవలం వ్యాపారాలకు మాత్రమే పరిమితం కాకుండా రాజకీయ, సామాజిక, సేవా రంగాల్లో చురుగ్గా పాల్గొని రాణిం చాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ ఆర్య వైశ్యులకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం, సీఎం జగన్మోహన్ రెడ్డి మంత్రి పదవులతో పాటు డిప్యూటీ స్పీకర్ పదవిని ఇచ్చి గౌరవించిందన్నారు. వన సమారా ధనలో పాల్గొన్న ఆర్యవైశ్యులకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, వైస్ ఎంపీపీ సుధారాజు భోజనాలు వడ్డించారు. ఎస్.కోట మండల ఆర్యవైశ్య కమిటీ సభ్యులు కార్తీక వనసమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఘనంగా విశాలాంధ్ర బుక్ హౌస్ వారోత్సవాలు



విశాలాంధ్ర - విజయనగరం : పుస్తక ప్రియులకి ఎల్లప్పుడూ ఎందరో రచయితలు రచించి ప్రచురణలు అందు బాటులోకి తీసుకొస్తున్న విజయనగరం విశాలాంధ్ర బుక్‌హౌస్‌లో ఆదివారం ఉదయం బుక్ హౌస్ జిల్లా ఇన్చార్జ్ సయ్యద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో 55వ జాతీయ పుస్తక వారో త్సవాలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సయ్యద్ ఇబ్రహీం మాట్లాడుతూ జాతీయ పుస్తక వారోత్సవాలు పురస్క రించుకుని ఈ రోజు నుంచి బుక్ హౌస్‌లో ప్రత్యేక పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆ సందర్భంగా విశాలాంధ్ర ప్రచురణలపై 20%, ఇతర ప్రచురణలపై 10 శాతం వరకు ప్రత్యేక తగ్గింపుతో సాహిత్య ప్రియులకి పుస్తకాలను అందు బాటులో ఉన్నాయన్నారు. ఈ ప్రదర్సన తేదీ 13-11-2022 నుండి 30-11-2022 వరకు ప్రదర్శన కొనసాగుతుంది. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సయ్యద్ ఇబ్రహీం కోరారు.

డెంకాడలో పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర - డెంకాడ : విజయనగరం పర్యటనలో భాగంగా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదివారం విజయనగరం జిల్లా గుంకలం జగనన్న లేఅవుట్ పరిశీలనకు వస్తున్న సందర్భంగా విశాఖపట్నం నుంచి వస్తున్న జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు డెంకాడ మండలంలోని జొన్నాడ వద్ద జనసేన వీర మహిళ తుమ్మి ఝాన్సీ అధ్యక్షతన కార్యకర్తలు అభిమానుల సమక్షంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా జనసేన కార్యకర్తలు అభిమానులు దారి పొడవున పవన్ కళ్యాణ్‌కి ఘనంగా స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తుమ్మి అప్పలరాజు, దొర దిండి రామారావు, బూర్ల. విజయశంకర్, పతివాడ అచ్చిమ నాయుడు, పిన్నింటి రాజారావు, తొత్తడి సూర్యప్రకాష్, లింగం రామలక్ష్మణ్, రామారావు, అట్టాడ ప్రమీల, అప్పలరాజు, బుజ్జి శివశంకర్ పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్ స్వామిభక్తి చాటుకుంటున్నారు : ఎమ్మెల్యే బడ్డుకొండ

విశాలాంధ్ర - నెల్లిమర్ల : పవన్ కళ్యాణ్ స్వామి భక్తిని చాటుకుంటున్నారని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. ఆదివారం ఆయన రామతీర్థంలో విలేకరులతో మాట్లాడారు. పవన్ కల్యాణ్ టీడీపీతో పొత్తు కొనసాగిస్తూ నీచ రాజకీయాలకు తెరతీ స్తున్నాడని మండి పడ్డారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల ఇళ్ల నిర్మాణాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకు న్నారన్నారు. ఖరీదైన భూములను ఇళ్లు లేని నిరుపేదలకు అందజేశామని లక్షలాది కుటుంబాలు లబ్ధిపొందాయన్నారు. అక్క, చెల్లెమ్మలకు ఇచ్చిన పట్టాలపై కోర్టులకు వెళ్లి మరీ అడ్డుకున్నారని, అయినప్పటికీ సమస్యలను అధిగమించి లక్షలాది మంది పేదలకు లబ్ధి చేకూర్చామన్నారు. భోగాపురం మండలంలోని సవరవిల్లిలో జగనన్న కోలనీకి వచ్చి ఇళ్ల నిర్మాణాలు ఏ విధంగా పూర్తయ్యాయో పరిశీలించాలని సవాల్ విసిరారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని గత ఎన్నికల వలె మళ్లీ బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.

అంగన్వాడీలు అంకిత భావంతో పనిచేయాలి



విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్ : రాష్ట్రంలో అన్ని అంగన్వాడి కేంద్రాలలో పనిచేస్తున్న సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు ఆదేశించారు. విజయనగరం మహిళా ప్రాంగణం లో శిక్షణ పూర్తిచేసుకుని తాత్కాలిక బాధ్యతలు తీసుకొన్న సూపర్వైజర్లకు ఆదివారం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ అప్పారావు మాట్లాడుతూ పిల్లలకు,గర్భిణీలకు మరియు బాలింతలకు తరుచుగా వైద్య పరీక్షలు నిర్వహించాలని, ఆరోగ్యం కోసం అన్ని జాగ్రత్తలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పథక సంచాలకులు శాంతి కుమారి, సిడిపోవులు, జిల్లా బాలల సంరక్షణ విభాగం ఇంచార్జీ అధికారి అరసవిల్లి నాయుడు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పల్గొన్నారు.

నేడు నుంచి గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - గుర్ల : 55వ గ్రంథాలయ వారోత్సవాలు నేడు నుంచి ప్రారంభ అవుతాయని గుర్ల గ్రంథాలయ అధికారి పి. రామారావు ఆదివారం తెలిపారు వారోత్సవాలు సంబంధించిన కరపత్రాన్ని ఆదివారం గ్రంధాలయంలో విడుదల చేశారు నేడు నుంచి 22 వరకు జరిగే ఈ వారోత్సవాలు సందర్భంగా వివిధ కార్యక్రమంలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు పుస్తక ప్రదర్శన, విద్యార్థులకు పలు పోటీలు సంస్కృతి కార్యక్రమంలో నిర్వహించినట్లు ఆయన తెలిపారు

చిరు వ్యాపారులకు 14 నెలలు అద్దె బకాయిలు మాఫీ చేయాలి

తెడ్డు వెంకటేశ్వరరావు డిమాండ్

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణం 16వ వార్డు చెలికాని సీతయ్యమ్మ మున్సిపల్ మార్కెట్లో చిరు వ్యాపారులకు 14 నెలలు అద్దె బకాయిలు మున్సిపల్ అధికారులు మాఫీ చేసి కరోనా సమయంలో కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిరు వ్యాపారులకు ప్రకటించిన రాయితీలను అమలు చేసి న్యాయం చేయాలని వీధి విక్రయదారుల కార్మిక ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెడ్డు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం అయినా బొబ్బిలి మున్సిపల్ పరిధిలో చెలికాని సీతయ్యమ్మ మున్సిపల్ మార్కెట్లో యార్డ్‌లో పర్యటించి పలువురు చిరు వ్యాపారులను కలిసి ఆర్థిక ఇబ్బం దులపై చర్చించారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారులు తమ సమస్యలను తెలియజేస్తు కరోన సమయంలో 14 నెలలు షాపులు మూసి వేయడంతో కుటుంబ పోషణ కోసం ప్రభు త్వాల నుండి ఎటువంటి ఉపాధి లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడితే మున్సిపల్ అధికారులు 14 నెలలు షాపుల అద్దె బకాయిలు ఒక్కొక్కరికి ఒక లక్ష యాభై వేల రూపాయలు చొప్పున చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని, చెల్లించకపోతే షాపులకు తాళాల వేస్తామని భయం బ్రాంతులకు గురి చేయడం మున్సిపల్ అధికారుల దుర్మార్గ చర్యలను తెడ్డు ఖండించారు. హృదుధ్ తుఫా నుతో కూడా తీవ్ర నష్టం జరిగి చిరువ్యాపారులు తీవ్ర ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొ న్నారని ప్రభు త్వం చిరు వ్యాపా రాలు ఆదుకోవడానికి ప్రభుత్వ జీవో నెంబర్ 9 ప్రకారం చిరు వ్యాపారం ఆదుకో వడానికి ప్రకటించిన ప్రత్యేక రాయితీలను కూడా వ్యా పారులకు అందకుండా మున్సిపల్ అధికారులు మోసం చేశారని ఆరోపించారు.

పవన్ కల్యాణ్‌వి నిరాధారమైన ఆరోపణలు

జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



విశాలాంధ్ర - విజయనగరం : జగనన్నకాలనీల విషయంలో పవన్ కళ్యాణ్ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గుంకలాం లే అవుట్‌లో జిరాయితీ భూమి లేదని, గతం లో పట్టా లు పొందిన వారికి తగిన పరి హారం చెల్లించి, భూసేకరణ చేయడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. అవినీతి జరిగిందని ఆరోపించడం కాదని, ఎక్కడ అవినీతి జరిగిందో వివరాలతో వెల్లడించాలన్నారు. చెప్పుడు సమాచారం ఆధారంగా పవన్ కళ్యాణ్ ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఒక్క లబ్దిదారుడైనా అవినీతి జరిగిందని పిర్యాదు చేసిన దాఖాలాలు లేవన్నారు. డి పట్టా ఇచ్చిన రైతు లెవరైనా ఫిర్యాదు చేసిన వివరాలుంటే చెప్పాలన్నారు. జిల్లా పరిషత్ లో తన కార్యా లయంలో ఆదివారం మజ్జి శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు. గుంకాలంలో రోడ్లు వేయడంతో పాటు మౌలిక వసతులు కల్పించడం జరిగిం దన్నారు. నరత్నాల్లో భాగంగా 30 లక్షలకు పైగా రాష్ట్రంలో ఇళ్లను పేదలకు జగన్మోహన్ రెడ్డి అందించారన్నారు. జిల్లాలో లక్షకు పైగా జగన్మోహన్ రెడ్డి మంజూరు చేశారన్నారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతున్న భాష ఒక పార్టీ అధ్యక్ష స్థాయిలో లేవన్నారు. టిడిపి హాయాంలో జన్మభూమి కమిటీల కనుసన్నల్లో ఇళ్ల మంజూరు జరిగిందని అందరికీ తెలిసిందేనన్నారు. వైద్య రంగంలో గ్రామీణ స్థాయిలో పేదలకు వైద్యం అందేలా సిఎం చర్యలు తీసుకున్నారన్నారు. మా ప్రాంతంలో రాజధాని వస్తే ఉత్తరాంధ్ర ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు.

చిట్టి గురువుల పరీక్షల పరిశీలన



విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో ఆదివారం "చిట్టి గురువులు "బి అభ్యసన పరీక్షలు నిర్వహించబడుచున్న తీరును పరిశీలించడం జరిగింది అని ఎమ్ ఈ ఓ జే.తిర్నాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల 8,257 మంది నిరక్షరాస్యులుకు అభ్యసన పరీక్షలు నిర్వహించారు. ఈ పరీ క్షలకు సుమారు 6,935 మంది హాజరయ్యారు. ఆగష్టు నెల నుండి 8,9 తరగతుల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని నిరక్షరాస్యులుకు అక్షరాస్యతా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 820 మంది చిట్టి గురువులు ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నిర్వహణలో మండల స్థాయి,గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది,వెలుగు సిబ్బంది, విద్యా శాఖ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ సహకారంతో నిర్వహించారు.

పవన్ కల్యాణ్ ఓ రాజకీయ అజ్ఞాని : ఎమ్మెల్యే అలజంగి



విశాలాంధ్ర - పార్వతీపురం/పార్వతీపురం రూరల్ : రాష్ట్రవ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా, నియోజక వర్గంలో పేదవారికి పెద్ద ఎత్తున ఇళ్లస్థలాలు ఇవ్వడంతోపాటు ఇల్లు నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన వైఎస్సార్సీపీ ప్రభుత్వ ఘనత గుర్తించని జనసేన అదినేత పవన్ కళ్యాణ్ ఓ రాజకీయ అజ్ఞాని అని పార్వతీపురం ఎమ్మెల్యే జోగారావు తెలిపారు. ఆదివారం మండలంలోని క్రిష్ణపల్లి గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవరత్నాలు పేరిట పెద్ద ఎత్తున చేస్తున్న అభివృద్ధిపనులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇదే పవన్ కళ్యాణ్ 2014-19 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక ఇల్లు అయినా కట్టించారా అని ఎమ్మెల్యే సూటిగా ప్రశ్నించారు. అలానే జనసేన పిల్ల నాయకులు పార్వతీపురంలో అక్కడక్కడ నలుగురు వ్యక్తులు ప్లకార్డులు పట్టుకొని ఈ ప్రభుత్వంలో ఏమీఅభివృద్ధి జరగలేదని చేస్తున్న దుష్ప్రచారంపై జనసేన పార్టీ తీరుపై ధ్వజమెత్తారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత 2019 నుంచి ఇప్పటి వరకు సుమారుగా 11,700 ఇల్లు పార్వతిపురం నియోజకవర్గ పరిధిలో మంజూరుకావడం జరిగిందని, అందులో ఇప్పటికే 8వేల ఇల్ల నిర్మాణాలు ప్రారంభం కావడంతో పాటు వివిధదశల్లో నిర్మాణాలు ఉన్నట్లు తెలిపారు. చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేని జనసేన, టీడీపి నేతలు చేస్తున్న ప్రకటనలు త్రిప్పి కొట్టాలని పిలువు నిచ్చారు .ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదలఅభ్యున్నతికి, అక్కా చెల్లెమ్మల సొంతింటికల నెరవేర్చదానికి చేస్తున్న కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు ఎంపీపీ మజ్జి శోభారాణి, జడ్పిటిసి బలగ రేపతమ్మ, ఏఎంసి చైర్పర్సన్ ఎం భాగ్యశ్రీ, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, స్థానిక సర్పంచ్ బోను రామి నాయుడు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, స్టేట్ డైరెక్టర్లు, ఏఎంసీ డైరెక్టర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలి



విశాలాంధ్ర - సీతానగరం : మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని మధ్యాహ్న భోజన పథకం కార్మి కుల యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు జి.వరలక్ష్మి తెలిపారు. ఆదివారంనాడు 3వ జిల్లా మహాసభలు సీతానగరం మండల కేంద్రంలో నిర్వహించగా ఆమె పాల్గొన్నారు. ముందుగా స్థానిక హనుమాన్ కూడలి నుండి మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక కాలనీలో సమావేశం నిర్వహించారుకనీస వేతనాన్ని అమలు చేయాలని, ఇస్కాన్ వంటి ప్రైవేటు సంస్థలకు మధ్యాహ్న భోజన పథకాన్ని అప్పగించవద్దని, రేట్లు పెంచాలని కోరుతూ పలు అంశాలపై పలుతీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో రామలక్ష్మి, ఇందిరా, శాంతకుమారి, తులసి, కొల్లి గంగునాయుడు, రెడ్డి లక్ష్మంనాయుడు, గవర వెంకట రమణ,రెడ్డి ఈశ్వరరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పార్వతీపురం మన్యంజిల్లా మధ్యాహ్న భోజన పథకం సంఘాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షరాలుగా జి.తులసి, వై.శాంత కుమారితోపాటు 11మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు : డిప్యూటీ డీఈవో బ్రహ్మాజీరావు



విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని డిప్యూటీ బ్రహ్మాజీ రావు అన్నారు ఆదివారం ఈ సందర్భంగా జిల్లా ఉపవిద్య శాఖ అధికారి బ్రహ్మాజీ రావు మాట్లాడుతూ పార్వతిపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పార్వతీపురం గిరిజన సహాయ సంక్షేమ అధికారి కార్యాల పరిధిలో ఉన్న పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. భారత ప్రభుత్వం నవంబర్ 15న జన జాతీయంగా ప్రకటించబడిందని. ఈ సందర్భంగా గిరిజన పోరాట యోధులను స్మరించుకుని స్వాతంత్ర పోరాటంలో వారి త్యాగాలను గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను గుర్తు చేసుకుంటూ ఈనెల 15 నుండి వారం రోజులు పాటు జన జాతీయ గౌరవ దినం గిరిజనుల గర్వ దినం కార్యక్రమం నిర్వహించేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపడం జరిగిందన్నారు. దీనిలో భాగంగానే పార్వతిపురం ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏ టి డబ్ల్యూ పార్వతిపురం పాయింట్ వారిగా విద్యార్థులకు క్రీడా ఎంపికలు వాలీబాల్ కబడ్డీ కోకో ఆటలను నిర్వహించడం జరిగిందని .ఇక్కడ ఎంపికైన విద్యార్థులను ఈనెల 15 జిల్లాస్థాయి ఎంపిక లో పాల్గొంటారని 18న రాష్ట్రస్థాయి క్రీడ పోటీల్లోకు వెళ్తారని తెలిపారు.

జగనన్న ఇల్లు పేరుతో దోపిడీ

కాలనీలను జనసేన నాయకులు పరిశీలన

విశాలాంధ్ర - బెలగాం : జగనన్న కాలనీకి సంబంధించి అర్బన్‌లో కూడా అదే దుస్థితి నెలకొందని జనసేన పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం పార్వతీపురం మన్యం జిల్లా జనసేన పార్టీ నాయకులు చందక అనిల్ కుమార్, వంగల దాలినాయుడు, రాజాన రాంబాబు తదితరులు బెలగాంలోని జగనన్న కాలనీ కట్టడాలను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి సొంతంగా బోరు తీసుకొని నీటిని వినియోగిస్తున్నామని లబ్ధిదారులు వారి దృష్టికి తీసుకువచ్చారు. రహదారి సదుపాయం కోసం రోడ్లు ఏర్పాటు చేయ లేదని, అలాగే ఇస్తున్న ఇసుక సరిపడటం లేదని, అది కూడా రవాణా చార్జీలు అధికంగా ఉండడంతో ఆర్థికంగా ఇసుక ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఇక ప్రభుత్వం ఇచ్చే రూ.1,80,000 లతో పునాదుల వరకు మాత్రమే వేయగలుగుతున్నామని, డిసెంబరు లోగా ఇళ్ల నిర్మాణాలు చేయమని ఒత్తిడి చేస్తున్నారని, ఇది ఎలా సాధ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ జగనన్న కాలనీలో జరుగుతున్న జగనన్న మోసం గురించి తనిఖీ చేసి ప్రజలకు నిజానిజాలు చెప్పేందుకు తమ పార్టీ అధినేత జనసేనాని కొణిదెల పవన్ కళ్యాణ్ జారీ చేసిన ఆదేశాల మేరకు పార్వతీ పురంలోని జగనన్న కాలనీలలో తనిఖీ చేయడం జరుగు తుందన్నారు. తమ తనిఖీల్లో జగనన్న కాలనీలలో జగనన్న మోసాలే కనిపిస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా జగనన్న మోసం, జగనన్న ఇల్లు... పేదలందరికీ కన్నీళ్లు అనే ఫ్లే కార్డులను ప్రదర్శించి జనసేన నాయకులు నిరసన తెలిపారు.

జోగమ్మపేట రిసార్టుకు పర్యాటకుల తాకిడి



విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని జోగమ్మపేట వద్దగల సాహితీ రిసార్ట్ ఆదివారం కిటకిటలాడింది. కార్తీక మాసంలో భక్తులు, యువత, ప్రజలు వనవిహారయాత్రకు ఎంతో ప్రాధాన్యతనిస్తారు. మన్యంజిల్లాతోపాటు ప్రక్కనేగల విజయనగరం జిల్లాలోని బొబ్బిలి రెవెన్యూ డివిజనులోని పలు మండలాలకు చెందినయువత పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఇక్కడ రిసార్ట్ వద్దగలప్రకృతి అందరినీ ఆకట్టుకుంటుంది. దీంతోపాటు ఇక్కడ స్విమ్మింగ్ పూల్, రెయిన్ డాన్స్, బుల్ ఫైట్, చిన్నపిల్లలకు పలు గేమ్స్ ఏర్పాటు తదితర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. సెలవుదినాల్లో ఎక్కువమంది ఇక్కడ కొంతసేపు సేద తీర్చు కోవడానికి రావడంగమనార్హం. ఇదిలా ఉండగా ఇక్కడకి ప్రక్కనేగల మామిడి తోటల్లో సీతానగరం మండలంలోని ఆర్యవైశ్య సంఘం, కళింగ వైశ్య సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన పిక్నిక్‌కు పెద్దఎత్తున కుటుంబ సభ్యులు, పిల్లలతో తరలివచ్చిరెండు సంఘాలు వేర్వేరుగా పిక్నిక్ లు ఏర్పాటుచేసుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి మమ్ముల విశ్వేశ్వరరావు, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ ఏ.సత్య నారాయణ, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కె.లక్ష్మణరావు, అరిశెట్టి గోవింద్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'గడపగడపకూ మన ప్రభుత్వం' : ఎమ్మెల్యే జోగారావు



విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రజా సమస్యలు పరిష్కరించడం జరుగు తుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. ఆదివారం మండలంలోని కృష్ణ పల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమమును నిర్వహించారు. ఇంటింటికి ఎమ్మెల్యే జోగారావు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామా లన్ని అభివృద్ధి చేస్తూ అర్హత ఉన్న ప్రతీ కుటుంభానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే అందవెస్తున్న ప్రజలందరి ప్రభుత్వం మనది అని సీఎం వైఎస్ జగన్ ను మళ్లీ సీఎం గా దీవించా లన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి నాయకత్వంలో మన ప్రభుత్వం చేస్తున్న అర్హత ఉండి ఇంకేమైనా సంక్షేమ పథకాలు అందటం లేకపోయినా, వారికి గల ఇబ్బందులను సహితం అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం కొరకు అధి కారులకు ఆదేశించడం జరుగు తుంద న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోను రామి నాయుడు, ఎంపీటీసీ భూతాల సుందరి, మండల జెడ్పీటీసీ సభ్యులు బలగ రేవతమ్మ, ఎంపీపీ మజ్జి శోభారాణి, ఏఎంసి చైర్ పర్సన్ ఎం భాగ్యశ్రీ, వైస్ చైర్మన్లు సిద్ధ జగన్నాథ రావు, పి శంకర్రావు, మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, ఆత్మ చైర్మన్ వై తిరుపతి రావు, మండల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్లు జీ శంకర్రావు, మడక విశ్వనాధం, జక్కు ప్రవీణ్, జీ సతీష్, అర్ రామకృష్ణ, పి.సూరిబాబు, ఎస్ శ్రీరాములు నాయుడు, పందు, వైసీపీ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీనియర్ కళాకారులను బొబ్బిలి యువరాజు బేబీ నాయన సన్మానం



విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : సీనియర్ కళాకారులను బొబ్బిలి యువరాజు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీ నాయన ఆదివారం ఘనంగా సత్కరించారు. ఏకపాత్ర పోటీలు వేణు గోపాల నాటక కళా సమితి బొబ్బిలి వారు నిర్వహించారు. ఇందులో భాగంగా పార్వతిపురం మండలంలోని సంఘం వలస గ్రామానికి చెందిన సీనియర్ కళాకారులు మాజీ సర్పంచ్ అమరాపు రామకృష్ణ, మూర్తి మాస్టర్‌లను దుశాల్వాతో పుష్పగుచ్చములు ఇచ్చి బేబీ నాయన సత్కరించారు. ఈ సందర్భంగా బేబీ నాయన మాట్లాడుతూ సమాజంలో అంతరించిపోతున్న కలలను ఇప్పటికీ కళాకారుల ద్వారా ఎంతగానో ఆనందిస్తున్నామని అన్నారు. వారిని ఎల్లప్పుడూ గౌరవించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. సీనియర్ కళాకారులు తోపాటు జూనియర్ కళాకారులు కూడా సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలని హితవు పలికారు సీనియర్ కళాకారులు సన్మాన గ్రహీతలు రామకృష్ణ మూర్తి మాస్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో కళాకారులను మరింత సమాజానికి ఉపయోగపడే విధంగా కలలను రూపొందిస్తామని కళాకారులను గుర్తించి సన్మానించడం బేబీ నాయక్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల వాల్ పోస్టర్లు విడుదల



విశాలాంధ్ర - సీతానగరం : స్తానిక శాఖా గ్రంధాల యం అవరణలో 55వజాతీయ గ్రంథాలయ వారోత్సవాల వాల్ పోస్ట ర్లును ఆదివారంనాడు పెదబోగిలి ఉప సర్పంచ్ అరవింద్, వార్డు సభ్యులు రామారావులు విడుదల చేశారు. ఈ నెల14 నుండి 20 వరకు ఈ వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. వారంరోజుల పాటు రకరకాల కార్యక్రమాలు నిర్వహిస్తామని శాఖాగ్రంధాలయ అధికారి వెంకట రమణ చెప్పారు. పుస్తకాల పరిచయం, పఠనం, ప్రదర్శనలు, విద్యార్థులకు వివిధ పోటీలు, కవి సమ్మేళనం, సెమినార్లు నిర్వహణ, దిశ చట్టంపై, సాధికారితపై అవగాహన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. పాఠకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేటి నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర- పార్వతీపురం రూరల్ : గరుగుబిల్లి శాఖ గ్రంథాలయ లో ఈనెల 14 నుంచి 20 వరకు జాతీయ గ్రంథాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయ నిర్వాహకులు నల్ల మధుసూదన్ రావు తెలిపారు. ఆదివారం గరుగుబిల్లి శాఖ గ్రంథాలయంలో వారోత్సవాలకు సంబంధించి ఏర్పాట్లను పూర్తి చేశారు. విద్యార్థులకు ప్రజలకు పాఠకులకు లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వాహకుల మాట్లాడుతూ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు వారోత్సవాలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులతో వారోత్సవాలు ప్రారంభిస్తామని అదేవిధంగా విద్యార్థులకు కథలు పాటల పోటీలు ఆటల పోటీలు తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వారోత్సవాల్లో గ్రంథాలు వల్ల ఉపయోగము భవిష్యత్తులో ఏ విధంగా ఉన్నత శిఖరాలు అధిరోహించడం తదితర వాటిని తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వారోత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రాజకీయ పరిపక్వత లేకి వ్యక్తి పవన్ కల్యాణ్ : ఎమ్మెల్యే కోలగట్ల

విశాలాంధ్ర విజయనగరం రూరల్. ప్రజాస్వామ్యం అంటే తెలియని, పరిపక్వత లేని నాయకుడు పవన్ కళ్యాణ్ అని రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, శాసనమండలి సభ్యులు డాక్టర్ పివి సూర్యనారాయణ రాజులు అన్నారు. ఆదివారం సాయంత్రం విజయనగరంలోని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముందుగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పర్యటనను శనివారం నాడే స్వాగతించామని అన్నారు. పవన్ కళ్యాణ్ తన పర్యటనకు కారణం తెలియకుండా అవినీతి జరిగిందంటూ కేకలు వేస్తూ, తన రాజకీయ ఉనికిని చాటుకోవడానికి చేసిన పర్యటన ఇది అని అన్నారు. ఏదైనా అవినీతి జరిగితే, కేవలం ప్రకటనలు కాకుండా నిరూపించే దమ్ము పవన్ కళ్యాణ్ కి ఉందా అని ప్రశ్నించారు. గుంకలానికి వచ్చావు, చూసావు, వెళ్లావు తప్ప గుంకలాములో ఒక రూపాయి అయినా అవినీతిని చూపించగలవా పవన్ కళ్యాణ్ అని అన్నారు. తన చేతకానితనంతో ప్రజలను మభ్యపెట్టేందుకు, చంద్రబాబుని సంతోషింప చేయడానికి పర్యటన చేస్తున్నాడే తప్ప, రాజకీయ పరిజ్ఞానం ఉందా అని ప్రశ్నించారు. విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ కేఏ పాల్‌కు, పవన్ కళ్యాణ్‌కు తేడా లేదని అన్నారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతున్న మాట, భాష ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని, యువ తను పెడత్రోవ పెట్టే విధంగా ఉన్నాయని అన్నారు. ప్యాకేజీ ఉంటేనే పవన్ కళ్యాణ్ రోడ్డు మీదకు వస్తాడని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వేలకోట్ల రూపాయలతో ప్రజా సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం ఖర్చు చేస్తున్నారని అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ఎంతో మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారని, ఎక్కడ అవినీతి లేకుండా పారదర్శకంగా నియామకాలు చేపట్టడం జరిగిందని అన్నారు. శాసన మండలి సభ్యులు డాక్టర్ పివి సూర్యనారాయణరాజు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పర్యటనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని జన సేన నాయకులు చెబుతున్న మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని అన్నారు. కేవలం 1500 మంది ఉంటే అది బ్రహ్మరథం అంటారా, లేక విశాఖపట్నంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రధాని రాకకు లక్షలాదిమందితో జరిగిన సభను బ్రహ్మరథం అంటారా అని ప్రశ్నించారు. ఒక్క సీటు కూడా గెలవలేని పవన్ కళ్యాణ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓడిస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఉత్తరాంధ్ర గురించి మాట్లాడే అర్హత పవన్ కళ్యాణ్ కు లేదని అన్నారు. పరిపక్వత లేని నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, జోనల్ ఇన్చార్జిలు, కార్పొరేటర్లు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కార్తీక వనభోజనాలు స్నేహభావానికి నిలయం

- డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : కార్తీక వనభోజనాలు సమైక్యతకు, ఆధ్యాత్మికతకు, స్నేహభావానికి నిలయాలని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. కార్తీక వన సమారాధనలో భాగంగా ఆదివారం నాడు జిల్లా శాలివాహన కుమ్మర సంఘం మరియు వీటి అగ్రహారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన వన సమారాధన కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. కార్తీక మాసం ఆధ్యాత్మిక సాధనకు అత్యంత పవిత్రమైనదని అన్నారు. మన సనాతన సంప్రదాయాలను కాపాడుతూ, ప్రజలలో ఆధ్యాత్మిక భావాలు, సేవా తత్పరత నెలకొనే విధంగా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. జిల్లా శాలివాహన సంఘం గౌరవ అధ్యక్షులు పీవీడీ ప్రసాదరావు మాట్లాడుతూ సంఘం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. అలాగే డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి గారి నేతృత్వంలో శాలివాహన సంఘానికి కమ్యూనిటీ హాల్ కేటాయించడం ఎంతైనా అభినందనీయమన్నారు. అలాగే కొత్తపేటలో కుమ్మరులకు అంశాలను కూడా మంజూరు చేయడం అభినందనీయం అన్నారు. త్వరలోనే మల్లమాంబ విగ్రహం ఏర్పాటు చేస్తామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల ప్రకటించడం తమ శాలివాహన సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మండవల్లి వెంకటరాజు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘాలకు అండగా ఉంటూ, సంఘాలకు దిశా నిర్దేశం చేస్తున్న కోలగట్ల వీరభద్ర స్వామి ఎంతైనా అభినందనీయులని అన్నారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నిర్వాహకులు డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణిని ఉచిత రీతిన సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం నాయకులు కోసూరు రమణ, రాలి శ్రీనివాసరావు, బుడుమూరు వెంకటి, ఉబ్బిశెట్టి అప్పలస్వామి, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆకి సూర్యప్రకాష్ రావు, బందారు వెంకటరావు, కె.శ్రీరామమూర్తి, బోడ పైడిశెట్టి, సంఘం ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : అంగన్వాడీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఉమా మహేశ్వరి డిమాండ్ చేశారు. జిల్లా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ 8వ జిల్లా మహాసభలు జిల్లా అధ్యక్షులు బి.పైడిరాజు అధ్యక్షతన స్థానిక ఎన్‌పిఆర్ భవనంలో జరిగింది. ముందుగా జిల్లా అధ్యక్షులు యూనియన్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రతినిధులు సభను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కార్యకర్తలు సమస్యలు పరిష్కారం చేయడంలో ఉద్యోగ భద్రత కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నయన్నరు. పథకాన్ని నీరుగార్చే విధంగా చర్యలు చేపట్టామన్నారు. జాతీయ విద్యా విధానం అమలు చేసి పూర్తిగా అంగన్వాడీ వ్యవస్థను నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. పౌష్టికాహారం అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తున్నాయని దీన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రైవేటీకరణ చేసే ఆలోచనను విరమించుకుని, ఉద్యోగ భద్రత సాధించుకునే వరకు, ఐసిడిఎస్ ను కాపాడుకునేందుకు పెద్ద ఎత్తున ఉద్యమించాలని ఆ దిశగా మహాసభల్లో చర్చించి కర్తవ్యాలను రూపొందించాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం కార్యదర్శి నివేదికను ప్రవేశ పెట్టారు.అనంతరం నూతన జిల్లా కమిటీని మహాసభ ఎన్నుకుంది. జిల్లా గౌరవ అధ్యక్షులుగా వి.లక్ష్మి, అధ్యక్ష, కార్యదర్శులుగా బి పైడిరాజు,ఎస్ అనసూయ, కోశాధికారిగా ఎం.కృష్ణవేణితో పాటు 28 మందితో నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మహాసభకు జిల్లా వ్యాప్తంగా వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు.

సీఐ జైభీమ్‌కు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో స్వర్ణం

విశాలాంధ్ర - బొబ్బిలి : ఈ నెల 12 మరియు 13 లలో రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ -2022 పోటీలు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఉక్కు స్టేడియం నందు జరగగా, ఈ పోటీలలో సీఐ జైభీమ్ 5 కిలో మీటర్ల రేస్ వాకింగ్ విభాగం లో 40ం గ్రూప్ నందు మొదటి స్థానంలో నిలిచారు. తద్వారా 2023 ఫిబ్రవరి నెల లో వెస్ట్ బెంగాల్ లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించామని సీఐ జైభీమ్ తెలిపారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ జై జై భీమ్ కు రాష్ట్రస్థాయిలో అథ్లెటిక్స్‌లో బంగారు పతకం సాధించడంతో తోటి ఉద్యోగులు, ప్రజా సంఘాల నాయకులు ప్రత్యేక అభినందనలు

ఘనంగా నారంశెట్టి బాలసాహిత్య పురస్కారాల ప్రదానం

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : పార్వతీపురం పట్టణానికి చెందిన 'నారంశెట్టి బాలసాహిత్య పీఠం' యొక్క ఆరవ వార్షికోత్సవ సభను స్థానిక కళింగ వైశ్య కళ్యాణ వేదికలో ఆదివారం జరిపింది. పీఠం అధ్యక్షుడు , కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత నారంశెట్టి ఉమామహేశ్వరరావు సభకు అధ్యక్షత వహించి తొలుత ప్రసంగించారు. "గత ఆరేళ్లుగా తమ పీఠం బాలసాహిత్య అభివృద్ధికి పాటు పడుతూ బాల సాహితీ వేత్తలను, బాల సాహిత్యాన్ని ప్రోత్సహించిందని, ఈ ఏడాది ఇద్దరు బాల సాహితీవేత్తలకు నారంశెట్టి బాలసాహిత్య పురస్కారాలను ప్రదానం చేయడమే కాకుండా వివిధ రంగాలకు చెందిన తొమ్మిది మంది ప్రముఖులకు ఉత్తరాంధ్ర ఆణిముత్యం పేరుతో సత్కరించామని తెలిపారు. ఆచార్య కొలకలూరి ఇనాక్ గారు మాట్లాడుతూ "సాహిత్యం దేవాలయం నుంచి మానవాలయంలోకి వచ్చిందని అన్నారు.

గీతకార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - బొబ్బిలి: రాష్ట్రంలో కల్లుగీత వృత్తిపై ఆధారపడిన కార్మికులు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత ఆధ్వర్యంలో కార్పొరేషన్ డైరెక్టర్లు నిర్వహించిన కృతజ్ఞత సభలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కళ్ళు గీస్తూ ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు చెల్లించే పరిహారాన్ని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయల వరకు పెంచిన సందర్భంగా కల్లుగీత కార్మికులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఎమ్మెల్యే శంబంగి ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని మార్గాల ప్రజలు సంక్షేమానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. ఈ నిర్ణయాలతో రాష్ట్రంలో 95245 మంది గీత కార్మికుల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని కల్లుగీత లైసెన్స్ విధానం అత్యంత పారదర్శకంగా జరిగేలా పాలసీని రూపొందించారని తెలిపారు. ఇంతటి సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గీత కార్మికులంతా ఆశీర్వదించి జీవితాంతం అండగా నిలవాలని సూచించారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి ప్రజల్లో ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు ఎల్లో మీడియా దుష్ప్రచారాలు చేస్తున్నాయని వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని గత ప్రభుత్వాలకు జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వానికి తేడాను ప్రజలంతా గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో యాత కార్పొరేషన్ డైరెక్టర్ పిల్లి సుజాత, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, వైస్ చైర్మన్ గొలగాన రమాదేవి, మండల పార్టీ అధ్యక్షులు శంబంగి వేణుగోపాలనాయుడు, ఉత్తరాంధ్ర యాత సంక్షేమ సంఘం అధ్యక్షులు పిల్లి నూకరాజు, డైరెక్టర్లు చుక్క విష్ణు వందన, కొలుసు రూపావతి, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంతో స్నేహ బంధం బలపర్చుకోవడానికే పీఎం పర్యటన

లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి ఎద్దేవా

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్ : ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిల బంధం ఇద్దరు మిత్రులు... పవిత్ర బంధం... కలిసుందాం రా సినిమాల మాదిరిగా ఉందని లోక్సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బీశెట్టి బాబ్జి ఎద్దేవా చేశారు. విజయనగరం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధాన నరేంద్ర మోడీ విశాఖ పర్యటనకు వస్తున్నారంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో కీలకమైన అంశాలపై, ప్రజా సమస్యలపై ప్రధాని మద్దతు పొందుతారని భావించామని, కానీ ఈ పర్యటన ఆద్యంతం ప్రధాని మరియు సీఎం స్నేహబంధం బలపరుచుకోవడానికి తప్ప రాష్ట్ర ప్రజలకు ఎటువంటి ప్రయోజనం చేకూరలేదని విమర్శించారు. ఈ పర్యటనలో అసల విషయాలు తెలివిగా పక్కకు పెట్టారని ఆరోపించారు.10,742 కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ ప్రోజెక్టులకు శనివారం శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసిన ప్రధానమంత్రి అదే పని ఢిల్లీ నుండి చేపడితే దాదాపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి 100 కోట్ల రూపాయల ప్రజా ధనం దుర్వినియోగం అయివుండేది కాదన్నారు. ప్రధానమంత్రి ప్రత్యేక హోదా కోసం, అమరావతి రాజధాని పై జరుగుతున్న రగడ కోసం, రైల్వే జోన్, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కోసం ఒక్క మాటకుడా మాట్లాకుండా పిట్ట కథలు,జగన్,మోడీ అనుబంధం ప్రజలకు చెప్పి మాయ చేసారని, సభ జరిగిన తీరు చూసి రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆవేదన చెందుతున్నారని అన్నారు.తెలుగు సినిమాకి హిందీ నటులు డబ్బింగ్ చెప్పినట్టు సభ నడిచిందని ఎద్దేవాచేశారు.ఆంధ్రుల సత్తా గొప్పదని చెపుతున్న ప్రధానమంత్రి మోడీ రాష్ట్రంలో ని ప్రధాన రాజకీయ పార్టీల నేతల తీరు చూసి పథకం ప్రకారం రాష్ట్ర అభివృద్ధికి అడ్డం పడుతున్నట్టు కనిపిస్తోందని,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా రాష్ట్ర సమస్యలపై అఖిలపక్షం ఏర్పాటు చేసి ప్రధానమంత్రి వద్దకు తీసుకు వెళ్లాలనే ఆలోచన చేయకపోవడం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ని రాజకీయ పార్టీలు, ప్రముఖ నాయకుల తీరు వలన రాష్ట్రం నష్టపోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. విశాఖపట్నం వారణాసి రైలు కి అనుమతి తెచ్చుకోలేని స్థితిలో రాష్ట్ర ఎంపీలు ఉన్నారని భీశెట్టి మండిపడ్డారు.

ప్రధాని పర్యటనతో ప్రజలకు ఒరిగిందేమిటి : ఆమ్ ఆద్మీ

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్ : ప్రధాని నరేంద్ర మోడీ విశాఖ పర్యటనతో రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమిటని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ కె.దయానంద్ ఆదివారం ఓ ప్రకటనలో ప్రశ్నించారు. శంకుస్థాపనల కోసమైతే ప్రధాని ఇక్కడికే రావాల్సిన అవసరం లేదని, ఢిల్లీ నుండి బటన్ నొక్కితే సరిపోతుందని అన్నారు. ప్రత్యేకహోదా, విభజన హామీలు, వాల్తేరు డివిజన్ తో కూడిన రైల్వే జోన్, స్టీల్ ప్లాంట్ లపై ప్రకటన చేస్తారని ఆశతో ఎదురుచూసిన ప్రజలకు ఎప్పటిలాగానే నిరాశే మిగిలిందని అన్నారు. రాజధాని పై స్పష్టత నివ్వకుండానే వెనుతిరిగారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకహోదా, విభజన హామీల కోసం మోడీకి అర్థం కాని తెలుగులో మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ప్రధాని పర్యటన రాజకీయ ప్రయోజనాల కోసమే తప్పా రాష్ట్ర ప్రయోజనాల కోసం మాత్రం కాదన్న విషయం ప్రజలు గమనించి రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతి ఐదుగురిలో...ఇద్దరికీ డయాబెటిస్

విశాలాంధ్ర- విజయనగరం క్రైమ్ : మధుమేహం (డయాబెటిస్) ఇది ప్రస్తుతం ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న అత్యంత ప్రమాదకరమైన సమస్యలలో ఒకటి. మూడు దశాబ్దాల క్రితం మధుమేహం అంటే భారతదేశ ప్రజలకు పెద్దగా పరిచయం లేని రోగం. 30 ఏళ్ల క్రితం వరకు ప్రజలకు తెలిసిందల్లా రోజంతా కష్టపడడం, కడుపునిండా తినడం, సుఖంగా నిద్రించడం. ఈ విధంగా ఏ సమయంలో చేయవలసిన పనులను ఆ సమయంలో క్రమ పద్ధతిలో చేసుకునేవారు.కాల క్రమంలో మానవ మేధస్సు పెరిగి శాస్త్ర, సాంకేతిక రంగాల వైపు ముందుకు దూసుకెల్లడంతో దేశ ప్రజలకు పని భారం తగ్గింది. మనిషికి శారీరక శ్రమ తగ్గడంతో పాటు ఆహారపు అలవాట్లలో మార్పులు, నిద్రలేమి కారణంగా రోగాల సమస్యలు కూడా క్రమంగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం భారతదేశ ప్రజల్ని అత్యధికంగా పట్టిపీడిస్తున్న సమస్యలు మధుమేహం (డయాబెటిస్) మరియు అధికరక్త పోటు (బిపి). ఈ రెండు వ్యాధుల కారణంగా దేశవ్యాప్తంగా ఏడాదికి లక్షలాదిమంది ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. ప్రధానంగా మధుమేహం మానవ శరీరాన్ని చెదపురుగు మాదిరిగా ముక్కలు, చెక్కలుగా కొరుక్కు తింటుంది. ఈ వ్యాధి సోకిన వారు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న తీవ్రమైన అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రస్తుత గణాంకాల ప్రకారం భారతదేశంలో ప్రతి ఐదుగురులో ఇద్దరు డయాబెటిస్ బారిన పడుతున్నారు. డయాబెటిస్ సోకిన వారు ఏడాదికి ఒకసారి కళ్ళు, గుండె, మూత్రపిండాల పరీక్షలను చేయించుకోవడం శ్రేయస్కరం. ఈరోజు ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని విశాలాంధ్ర ప్రతినిధి ప్రముఖ ఫార్మాసుటికల్ సైన్సెస్ సలహాలతో మధుమేహం రోగులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించే ప్రయత్నం చేశారు.

మధుమేహం-ఆహార నియమాలు :

- ప్రతిరోజు ఒకే సమయంలో 4 లేదా 5 దఫాలుగా ఆహారం తీసుకోవాలి.

-లి తక్కువ కొవ్వు కలిగిన పాలు మరియు సాధారణ టి కంటే హెర్బల్ టీ తీసుకోవాలి.

క్యారెట్, దోసకాయ, ఉల్లిపాయ వంటి తక్కువ కేలరీలు గల ఆహార పదార్థాలను తీసుకోవాలి.

- క్యాబేజీ, క్యాలీఫ్లవర్, బెండకాయలు, వెల్లుల్లి, బొప్పాయి, బత్తాయి, నారింజ, నిమ్మ, జామతోపాటు మజ్జిగ, మీగడ లేని పాలు, పంచదార లేని టీ, చేపలు కొవ్వు లేని కోడిమాంసం వంటి వాటిని సాధారణ మోతాదులో తీసుకోవచ్చు.

-లి బంగాళ, కంద దుంపలు, సగ్గుబియ్యం, అరటి పండ్లు, మామిడి, సీతాఫలాలు పరిమితంగా తీసుకోవాలి.

- డయాబెటిస్ వచ్చినవారు గోధుమలు తింటే చాలు అనేది అపోహ మాత్రమే. తక్కువ పిండి పదార్థాలు, ఎక్కువ పీచు ఉండే పెసలు, సెనగలు, రాగులు, చోళ్ళు, జొన్నలు, సజ్జలు, బార్లీ, గంట్లు, పొర ఉన్న బియ్యంతో పాటు పప్పు ధాన్యాలు, ఆకుకూరలు, కాయగూరలు, నిమ్మకాయలు తప్పనిసరిగా ప్రతిరోజు తీసుకోవడం మంచిది.

హానికరమైన పనులు :

- ఏది ఎక్కువగా తిన కూడదు మరియు ఉపవాసం చేయకూడదు. ఉప్పు తగ్గించడంతోపాటు కాఫీ, టీ తక్కువగా తీసుకోవాలి. మద్యం, పొగాకు తీసుకోరాదు. కొవ్వు పదార్థాలు వేయించిన ఆహారం, పంచదార, ఐస్ క్రీములు, జాములు, నూనె కలిగిన పచ్చళ్ళు మరియు అధిక కేలరీలు కలిగిన పదార్థాలను వాడ కూడదు.

చేయాల్సిన పనులు :

నూనె తక్కువగా వాడిన శాఖాహార భోజనం తీసుకోవడం మంచిది. వేపుడు పదార్థాలు కంటే ఉడకబెట్టిన లేదా ఆవిరి మీద ఉడికించిన ఆహారం తీసుకోవాలి. క్రమం తప్పకుండా తేలికపాటి వ్యాయామాలు చేయాలి. వైద్యులు చెప్పిన విధంగా ఇన్సూలిన్ లేదా గ్లూకోజ్ తగ్గించే మందులు శ్రద్ధగా తీసుకోవాలి. గ్లూకోజ్ పరిమాణం తగ్గిపోయే అవకాశం ఉన్నందున అందుబాటులో చాక్లెట్లు వంటి తీపి వస్తువులను ఉంచుకొని నీరసం వచ్చినప్పుడు వాటిని తీసుకోవాలి.

అట్రాసిటీ చట్టం దుర్వినియోగం : తూర్పుకాపు సంఘం

విశాలాంధ్ర - నెల్లిమర్ల : కొంతమంది అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేసి ప్రశాంతంగా ఉన్న జిల్లా వాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తూర్పు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు రొంగలి రామారావు అన్నారు. మిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నెల్లిమర్ల నగరపంచాయతీ వార్డు కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ ను ఆదివారం పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కుదిపి నీలం రాజు పేటకు చెందిన కొంతమంది గిరిజనులు మైపాడ ప్రసాద్ పై దాడికి దిగడంతో పాటు, పైగా అట్రాసిటీ కేసు పెట్టడం దారుణమన్నారు. కుదిపి నీలం రాజుపేట నుంచి వచ్చి నెల్లిమర్ల లో ప్రసాద్ పై దాడిచేయడం దారుణమన్నారు. కౌన్సిలర్ స్థాయి వ్యక్తిపై దాడికి దిగిన వారు సామాన్యులపై దాడికి దిగరా అని ప్రశ్నించారు. ప్రసాద్ పై దాడికి దిగిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా అధికారులు, పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు.

విశాలాంధ్ర - వేపాడ/కొత్తవలస :కొత్తవలస మండలం ముసిరాం గ్రామ సచివాలయం పరిధిలో శృంగవరపుకోట శాసనసభ్యులు కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం 114వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుంచి వస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. పార్టీలకతీతంగా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వాలంటీర్లు ద్వారా సక్రమంగా అందుతున్నాయని అవ్వ, తాతలు, చెప్పడంతో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. కుల, మత, భేదాలు లేకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరినీ తన సొంత కుటుంబంలా చూస్తూ సంక్షేమ పాలన అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నీలం శెట్టి గోపమ్మ, జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, మండల పార్టీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు,వేపాడ ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, పార్టీ నాయకులు పైడం నాయుడు,పైడి రాజు, చింతల శ్రీను, దమ్ము రమణ, మదీనా అప్పల రాము, వెంకటరమణ, బుసాల దేముడు, మూర్తి, అనిల్, సాల్మన్ రాజు, రామారావు, తాతబాబు తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పకడ్బందీగా ప్రాథమిక స్థాయి మదింపు పరీక్షలు

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని చిట్టిగురువులు నూతన అక్షరాస్యతా కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిర్వహించిన ప్రాథమిక స్థాయి మదింపు పరీక్షలో మండలంలోని 29గ్రామ పంచాయితీలకు సంబంధించి 2,480 మంది అభ్యాసకులు హాజరయ్యారు. వీరిలో 720మంది పురుషులు కాగా 1765మంది మహిళలు ఈ పరీక్షలో పాల్గొన్నారు. ఈ పరీక్షలను గ్రామ స్థాయిలో వాలంటీర్లు నిర్వహించగా ఎంఎల్‌ఓ తాతబాబు పర్యవేక్షించారు.

మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో విజయనగరం జిల్లా క్రీడాకారులు ప్రతిభ

- 123 పతకాలతో ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించిన జిల్లా క్రీడాకారులు

- విజేతలకు మెడల్స్ ప్రధానం చేసిన ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఆంధ్రప్రదేశ్ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో విజయనగరం జిల్లా వెటరన్ క్రీడాకారులు అద్భుత ప్రదర్శన ఇచ్చి 123 పతకాలతో ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించారని ఎమ్మెల్సీ, విజయనగరం జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇందుకూరి రఘురాజు అభినందించారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంటు ఉక్కు స్టేడియంలో రెండు రోజులుగా జరుగుతున్న 42వ ఏపీ మాస్టర్ అథ్లెటిక్స్ వెటరన్ చాంపియన్ షిప్ పోటీలు ఆదివారం ముగిసాయి. ఈ ముగింపు పోటీలకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఎస్.కోట వైస్ ఎంపీపీ సుధారాజు దంపతులు ముఖ్య అతిధులుగా హాజరయి విజేతలకు మెడల్స్, ప్రశంసాపత్రాలను ప్రధానం చేశారు. కాగా ఈ వెటరన్ అథ్లెటిక్స్ పోటీల్లో 30 నుండి 90 ఏళ్ల వయసున్న 700మంది క్రీడాకారులు వివిధ క్రీడాంశాల్లో పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో ఛాంపియన్షిప్ పోటీల నిర్వాహకులు, మాస్టర్ అథ్లెటిక్స్ విశాఖపట్టణం జిల్లా అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వేపాడలో భారీకార్తీక అన్నసమారాధన

విశాలాంధ్ర - వేపాడ : మండల కేంద్రం వేపాడలోని మంచి నీటి కోనేరు సమీపంలో గల కళ్ళాల వద్ద ఆదివారం భారీ కార్తీక అన్న సమారాధన జరిగింది. గ్రామ పెద్దలు, యువకుల సారథ్యంలో జరిగిన ఈ అన్నసమారాధన కార్యక్రమంలో వేపాడ వల్లంపూడి గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు హాజరు కాగా వారికి ప్రత్యేకంగా అన్నప్ర సాదాలను సమకూర్చారు. అలాగే ఆయా గ్రామాలకు చెందిన వందలాది మంది ప్రజలు అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొనీ అన్న ప్రసాదాలను స్వీకరించారు.

నేడు రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల సమావేశం

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా పింఛనుదారుల సమావేశం నవంబరు 14తేది సోమవారం ఉదయం 10గం.లకు స్థానిక రైతు బజార్ సమీపంలో గల రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల భవనంలో జరువబడునని పార్వతీపురం మన్యం జిల్లా రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల సంఘ కార్యదర్శి డి.గణపతిరావు తెలిపారు. కావున డివిజన్ పరిధిలోని గరుగుబిల్లి, కొమరాడ, జియ్యమ్మవలస, పార్వతీపురం మండలంలో వున్న విశ్రాంత ఉద్యోగులు యావన్మంది హాజరై సమావేశాన్ని జయప్రదం చేయవలసినదిగా కోరారు.

ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర - డెంకాడ : బాలల దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేసేందుకు లెండి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ యూనిట్ విజయనగరం జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ హరిబాబు తమ్మినేని ఆధ్వర్యంలో శారీరక వికలాంగ పిల్లల అనాథాశ్రమాన్ని సందర్శించింది. వాలంటీర్లు ఆ విద్యాలయం పిల్లలలకు ఆటలను నిర్వహించి, బాలల దినోత్సవం యొక్క స్ఫూర్తిని ఆస్వాదించడానికి వారిని ప్రోత్సహించారు. వారి దినచర్యను తెలుసుకుని జీవితంలో బాగా ఎదిగేలా ప్రోత్సహించడం ద్వారా వారితో సంభాషించారు. స్కూల్ మాస్టర్ రాంబాబు అనాథాశ్రమాన్ని ఎలా నడుపుతున్నారో, పిల్లలు పెరుగుతున్నప్పుడు ఎదురయ్యే సమస్యలను వివరించారు. కార్యక్రమంలో వాలంటీర్ నాయకులు అనూష్, శ్రీజ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా సూర్యభగవానుడి కల్యాణ మహోత్సవం

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట పట్టణంలోని శ్రీసూర్యదేవాలయం 40వ వార్షికోత్సవం సందర్భంగా సూర్యభగవానుడి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా ఆదివారం నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవాన్ని విశాఖ జిల్లా చినముషిడివాడకు చెందిన జయంతి శేషగిరిరావు దంపతులు కల్యాణ కర్తలుగా వ్యవహరించారు. అనంతరం స్వామివారికి పాలాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కల్యాణాన్ని వేద పండితులు విన్నకోట సూర్య నారాయణ మూర్తి (సూరిబాబు), లట్టాల గుణశాస్త్రి (చిట్టిశాస్త్రి), విన్నకోట శంకరరావుశర్మలు జరిపించారు. ఈ పూజల్లో పుణ్యగిరి దేవస్థానం మాజీ ఛైర్మన్ గార్లపాటి సాయినాథ్, అనూరాధ దంపతులు, ఎస్.కోట బ్రాహ్మణ సమాఖ్య సభ్యులు పాల్గొన్నా

బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర - దత్తిరాజేరు : ఈనెల 14వ తేదీన బాలల దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ సురేష్ మహంతి కుమార్తె ఊహ మహంతి ఆదివారం స్థానిక విలేకరులకు తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన భారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజున బాలల దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు ఆనాడే మన చాచా నెహ్రూ నడుము బిగించి మన పిల్లలు ఉద్యానవనంలో మొగ్గ లాంటి వారిని మన భారత జాతి భవిష్యత్తు మరియు రేపటి పౌరులు కాబట్టి ప్రేమతో వారిని జాగ్రత్తగా పోషించాలన్నారు. ఐక్యరాజ్యసమితి బాలల విశ్వ తీర్మానంలో మన దేశము ప్రముఖ పాత్ర పోషించిందని బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు అనేక చట్టాలు చేసి బాధిత చిన్నారులకు విద్య మరియు పునరావాసం కొరకు పథకాలు అమలు చేసిందని తెలిపారు. పిల్లలను పొలం పనులకు పశువులను కాపలాకు పంపించకుండా అది వారి బాధ్యతని వారి పిల్లలను స్థానిక స్కూల్లో చేర్పించి వారి జీవితాల్లో మార్పులు తీసుకురావాలని అన్నారు. మండలంలో గల వివిధ గ్రామాల్లో 1212 మంది పిల్లలకు స్కూల్ బ్యాగ్ కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు తన జీవితం ఉన్నంతవరకు బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. బాలల దినోత్సవం రోజున బాల, బాలికలకు డ్రాయింగ్ మరియు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలియజేశారు.

విద్యార్థులకు పాటల పోటీలు

విశాలాంధ్ర - తెర్లాం : తెర్లాం మండలంలో తెర్లాం శాఖ గ్రంథాలయంలో ఆదివారం చదవడం - మాకిష్టం కార్యక్రమం లో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ మరియు చిల్డ్రన్ క్లబ్ లో భాగంగా చదివించడం, కథలు పుస్తకాలు చదివించడం జరిగింది. మరియు గేయాలు పాడటం వంటివి నిర్వహించడం అయింది అని స్థానిక గ్రంథాలయం అధికారి సి.హెచ్. కృష్ణ మూర్తి తెలిపారు.